# పెళ్ళయిపోయింది...

టి. శ్రీవల్లీ రాధిక



"గాయత్రికి పెళ్ళి కుదిరిందిరా" అంది మా అక్కయ్య నేను ఇంటికి రాగానే.

ఆశ్చర్యంగా తల ఎత్తాను "ఏమిటి రుబ్బురోలుకా!"

పూలు కోస్తున్న చెల్లెలూ, చదువుకుంటోన్న తమ్ముడూ ఫక్కున నవ్వారు.

"ఊర్కోరా!" మందలింపుగా అంది అక్కయ్య తను కూడా ముసిముసిగా నవ్వుతూ.

"కూర్చో చెబుతాను", కూర్చీ ఇవతలకి లాగుతూ హుషారుగా అంది.

'సరేలే. అన్నీ ఇప్పుడేనా ఏమిటి! వాడసలే ఆఫీసు నుంచి అలసిపోయి వచ్చాడు", మంచి నీళ్ళు తెచ్చిస్తూ అమ్మ కసురుకుంది.

"ముందు కాళ్ళు కడుక్కొని రా. అవన్నీ తర్వాత చెప్పకోవచ్చు". ఆర్డర్ వినగానే బలవంతంగా లోప లికి నడిచాను.

"గాయత్రికి పెళ్ళి.."

స్నానం చేస్తున్నంత సేపూ అదేమాట మనసులో మెదులుతోంది.

అవును మరి. పదేళ్ళ నుంచీ చెప్పకుంటున్న మాట.

గాయత్రీ వాళ్ళు మాకు దూరపు చుట్టాలు. నాకు వరుసకి అక్కయ్య అవుతుంది ఆమె.

నాకు బాగా గుర్తుంది. పదేళ్ళ క్రితం.. అప్పుడు ఆమెకి ఇరవై ఏళ్ళు వుంటాయేమో!

ఒకరోజు మధ్యాహ్నం, అమ్మ మమ్మల్ని స్కూల్‌కి పంపిస్తూ చెప్పింది.

"ఇవాళ నేను పెదనాన్నగారి ఇంటికి వెడుతు న్నాను. గాయత్రక్కని చూడడానికి పెళ్ళివారొస్తు న్నారు" అని.

ఆరోజు సాయంత్రం స్కూల్ నుంచి వచ్చి అమ్మ కోసం ఎదురు చూస్తూ వరండాలో కూర్చున్నాం.

ఏడు గంటలకి వచ్చింది అమ్మ. కారబ్బూందీ, లడ్డూలు పట్టుకుని.

పిల్లలందరం అవి తీసుకుని తింటుంటే.. నాన్న అడిగారు "ఎలా వున్నాడు పెళ్ళికొడుకు!" అని.

'బానే వున్నాడు. కానీ ఇది వాళ్ళకి నచ్చుతుందో లేదో మరి! పిల్ల కొంచెం లావుగదా!" అమ్మ పెదవి విరిచింది.

అదిగో అలా మొదలయిన పెళ్ళిచూపుల ప్రహ సనం ఈ పదేళ్ళలోనూ ఎన్నిసార్లు జరిగిందో!

మొదట్లో ప్రతిసారీ సహాయానికి అమ్మ వెళ్ళేది వచ్చేటప్పుడు ఏదో ఒక స్వీటు పట్టుకొచ్చేది.

అందుకనే కాబోలు అప్పుడు మాకు గాయత్రక్క పెళ్ళి చూపులంటే సంబరంగానే వుండేది.

కానీ ఆ తర్వాత్తర్వాత చిరాకు మొదలైంది "ఎన్నాళ్ళు బాబూ ఈ గొడవ!" అనుకునేవాళ్ళం ఇంట్లో అందరం.

నే స్కూల్ చదువు అయిపోగానే కాలేజీలో చేరాను. గ్రాడ్యుయేషనూ అయిపోయి ఉద్యోగంలో చేరాను. అక్కయ్యకి పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు పుట్టారు. మళ్ళీ పురిటికి వచ్చింది.

గాయత్రి మాత్రం ఇప్పటివరకూ అలాగే వుంది. ఒక్కొక్కసారి ఒక్కొనెల లోనే నాలుగైదు పెళ్ళి చూపులు జరిగేవి. "ఇదిగో.. వీటిల్లో ఏదో ఒకటి ఖాయమైపోతుంది" అనుకునేవాళ్ళు.

**పది రోజులలో గాయత్రి అలా అయిపోయిందంటే ఆశ్చర్యమేసింది. ఆశ్చర్యంలో ఏముంది లెండి... పది రోజులకు ముందే 'ఒక పిచ్చివాడికి' కట్నకానుకలతోపాటు ఆ పిల్లనిచ్చి పెళ్లి చేశారు.**



అవి అక్కడితోనే ఆగిపోయేవి. ఒకనెలో, వారమో గాప్. మళ్ళీ పెళ్ళిచూపులు. మళ్ళీ నిరాశ.

సాధారణంగా అసలు ఎవరికీ పిల్ల నచ్చేది కాదు. ఎలాగోలా నచ్చిందనిపిస్తే.. జాతకాలు.. కట్నాలు... ఏదో ఒక స్టేజిలో అంతా మొదటికొచ్చేది.

ఇన్నేళ్ళలోనూ గాయత్రి సాధించింది ఏమీలేదు. అదే మెట్రిక్యులేషన్ చదువు. అదే రుబ్బురోలు రూపం.

కాకపోతే ఈమధ్య కుట్టు పనో నేర్చుకున్నట్టుంది. చుట్టుపక్కల వాళ్ళ బట్టలు కుట్టి నెలకో అయిదొందలు సంపాదిస్తోందిట!

"అందరూ ఆశ వదిలేసుకున్నాక ఇప్పుడు హఠాత్తుగా ఎలా కుదిరిందో ఈ పెళ్ళి!"

ఆలోచిస్తూ బయటికి వచ్చాను. అమ్మ టిఫిన్ పెట్టింది. అక్కయ్య మెల్లగా వచ్చి పక్కన కూర్చుంది.

"ఊ చెప్పు" అన్నాను నేను.

"ఏముందిలే చెప్పడానికి.." అంటూనే మొదలు పెట్టింది.

"అబ్బాయికి సెక్రటేరియట్‌లో ఉద్యోగం. మొదటి పెళ్ళి సంబంధమే. పాతిక వేలు కట్నం ఇస్తున్నారు. మా పిన్నత్తగారి ఆడపడుచు వాళ్ళు ముషీరాబాద్‌లో వుంటారు. మొన్న వాళ్ళ ఇంటికి వెడితే ఆవిడ చెప్పింది ఈ సంబంధం..

"ఓహో!.. ఇది నీ నిర్వాకమేనా అయితే!" దాని మాటలు పూర్తికాకముందే ఆశ్చర్యంగా అన్నాను.

అది నవ్వుతూ తల వూపింది. పదేళ్ళ నుంచీ ఏ పని చేయలేక అందరూ చేతులెత్తేశారో దానిని తను సాధించిన గర్వం అక్కయ్య కళ్ళలో మెరుస్తోంది.

"ఎన్నేళ్ళేమిటి ఇంతకీ అబ్బాయికి!" మంచినీళ్ళ గ్లాసందుకుంటూ అడిగాను.

"నలభై". అక్కయ్య తాపీగా చెప్పిన జవాబుకి పొలమారింది.

"ఏమిటీ!!..మరి అబ్బాయి.. అబ్బాయి అంటావే!"

నా కంగారు చూసి అమ్మతో సహా అందరూ నవ్వారు.

"దీనికే ముప్ఫయ్ అయిదేళ్ళు వున్నాయి కదురా!" అంది అమ్మ

** ** ** ** **

పది రోజుల తర్వాత.. ఆరోజు ఆఫీసులో ఇన్‌స్పెక్షన్. అదికాదు ఆరోజుకి వున్న ప్రాముఖ్యం. ఆరోజు గాయత్రి పెళ్ళి. అదే విశేషం.

ఇంట్లో అందరం పొద్దున పూటనే వెళ్ళిపోయాం.

నేను సాయంత్రం ఆఫీసు అవగానే ఆటోలో కళ్యాణమండపానికి బయలుదేరాను.

నలభై ఏళ్ళ పెళ్ళికొడుకునీ, ముప్ఫయ్ అయిదేళ్ళ పెళ్ళికూతుర్నీ చూడడం అంటే సరదాగా వుంది. నాకే కాదు ఇంట్లో అందరికీ అలాగే వుంది. ఇంకా కరెక్ట్‌గా చెప్పాలంటే కొంచెం వేళాకోళంగా కూడా వుంది.

గాయత్రి రూపం అలాగే వుంటుంది మరి. మా అమ్మకన్నా లావుగా, పెద్దదానిలా వుంటుంది. నల్లటి మొహం.

ఆ అమ్మాయిని పెళ్ళికూతురిగా వూహిస్తుంటేనే నవ్వొస్తోంది. మేమందరం గాయత్రి అని చెప్పుకో పడం మానేసి చాలా రోజులైంది. ఇంట్లో ఎప్పుడు మాట్లాడుకున్నా 'రుబ్బురోలు' అనో 'ఆర్.ఆర్' అనో అనుకుంటాం.

ఆటో ఆగగానే కళ్యాణమండపంలోకి నడిచాను. మాకు వున్నటువంటి సరదానే అందరికీ వున్నట్టుంది. చాలామంది వచ్చారు పెళ్ళికి. కానీ పెళ్ళిపందిరంతా ఏదో ఉత్సాహం లాంటి నీరసం. నీరసం లాంటి ఉత్సాహం.

ఇదివరకు నేను చూసిన పెళ్ళిళ్ళలా లేదు ఇది. పెళ్ళికూతురి చుట్టూ రంగురంగుల పట్టు చీరలలో స్నేహితురాళ్ళు, వేళాకోళాలు.. ఛలోక్తులూ..కిల

కిల నవ్వులూ.. ఇవేమి లేవిక్కడ.

"అమ్మా! ఆ పళ్ళెమూ, గ్లాసూ ఇలా ఇందు కోండి" లాంటి బ్రాహ్మడి మాటలూ.. మాట్లా డుకోవడమే మరచిపోయినట్టున్న చుట్టాలూ.. "హమ్మయ్య! ఎలాగోలా ఈ కాస్త తంతూ అయిపోతే!" అన్నట్టు చూసే ముఖ భంగిమలు..

పెద్దమ్మ, పెద్దనాన్న అయితే..ఏదో ఈ ఘడియ కోసమే ప్రాణం నిలువుకున్న వాళ్ళలా వున్నారు. "అక్కడ తాళి కట్టగానే ఇక్కడ వీళ్ళు సెలవు తీసుకుంటారేమో! అనిపిస్తోంది వాళ్ళని చూస్తుంటే.

ఎవరెలా వుంటేనేం! మొత్తానికి పెళ్లి అయిపో యింది. గాయత్రి పెళ్ళి అ..యి..పో..యిం..ది.

పెళ్ళిలో అక్కయ్యని అందరూ మెచ్చుకున్నారు. ఇన్నాళ్ళుగా గుదరని గాయత్రి పెళ్ళిని ఈరోజు అది కుదిర్చినందుకు.


పెదనాన్న ఇల్లు అమ్మేశారట. అప్పులన్నీ పోగా యాభైవేలు మిగిలాయి. పాతికవేలు కట్నం.. పాతిక వేలు పెళ్ళి ఖర్చు.

ఇంక చేతిలో పైసా లేదు. అయితేనేం! పెళ్ళ యిపోయింది. గాయత్రి పెళ్ళయిపోయింది.

తెల్లవారాక ఆ నీరస వాతావరణంలో వుండాలని అనిపించలేదు నాకు. "ఇంటికెళ్లిపోదాం పదండి" అంటూ అందరినీ బయలుదేరదీశాను.

తాళం తీసి ఇంట్లో అడుగుపెడుతుంటే తమ్ముడు రెండు చేతులు పైకెత్తి గోడలకీ, ఇంటికీ చెబుతున్నట్టుగా అరిచాడు "గాయత్రి పెళ్ళయి పోయిందోచ్!"అని. వాడి అరుపులకి రెండు చెవులూ గట్టిగా మూసుకుంటూ "అబ్బా!" అంది చెల్లెలు. "ఎందుకలా అరుస్తావ్! మా అందరికీ తెలుసులే!" అంటూ వాడ్ని కసురుకుంది. అత ర్వాత రెండు చేతులూ గుండెల మీద పెట్టుకుని "హమ్మయ్య! ఎలాగో గట్టెక్కాం వాయనా!" అంది మా పెద్దమ్మని ఇమిటేట్ చేస్తూ.

దాని యాక్షన్ చూసి అందరం ఫక్కున నవ్వాం.



లింకుల్లేవంటున్న టాబూ

ఈమధ్య అజయ్ జడేజాతో ఏదో వ్యవ హారం నడుస్తోందట కదా! అని టాబూని అడిగితే, 'దయచేసి నాకు లింకులేవీ అంటగ ట్టవద్దు, అయినా నేను అతడిని ఒక అవార్డుల ఫంక్షన్‌లో ఒక్కసారి కలిశానంతే! అయినా ఈ సినిమా వాళ్ళు ఆడా, మగా పక్కపక్కన కనిపిస్తే చాలు లింకులుకట్టేస్తారు! అని తనకు తానే క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చుకుంది.

రెండో రోజు సాయంత్రం నేను ఇంటికి వచ్చేస రికి అమ్మ, అక్కయ్య ఇంట్లో లేరు. మంచినీళ్ళు తెచ్చిచ్చిన చెల్లెల్ని "ఎక్కడికి వెళ్ళారు వీళ్ళిద్దరూ!" అని అడిగాను.

"గాయత్రక్కా వాళ్ళింటికి" అంది అది.

"ఎందుకు!"

"ఏమో! అంటూ అది గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయింది.

తమ్ముడు మాత్రం నా ప్రక్కనుంచి వెడుతూ కన్ను గీటాడు. "అన్నయ్యా! ఇవాళ రుబ్బురోలుకి ఫస్ట్‌నైట్‌ట".

ఆ వెంటనే వాడు కూడా లోపలికి పరుగెట్టాడు. 'వెధవా!' అనుకుంటూ నవ్వుకున్నాను నేను.



పర్మిషన్ కోసం
సల్మాన్ పాట్లు

చాలా కాలం నుంచి నెట్టుకొస్తున్న తెరచాటు వ్యవహారాన్ని ఇకనైనా బట్టబయలు చేయాలను కున్నాడో, ఏమో! సల్మాన్ ఖాన్ అమెరికా వెళ్ళి ప్రియురాలు సోమీఆలీని కలిశాడు. తనతోటి హీరోలందరూ నిశ్చితార్థాలూ, పెళ్ళిళ్లూ చేసే సుకుంటుంటే ఇతగాడు మాత్రం ప్రియురాలి పర్మిషన్ కోసం పాట్లు పడుతున్నాడు. సోమీ ఆలీ మళ్ళీ వాయిదా వేసిందట. అమెరికాలో ఇతణ్ణే మించిన మొనగాడున్నాడా?

నాలుగు రోజుల తర్వాత గాయత్రి కాపురానికి వెళ్ళిందని తెలిసింది. నేను ముందే అనుకున్నట్టుగా ఆమె అలా వెళ్ళిందో లేదో, పెదనాన్నకి జబ్బు చేసింది.

ఆ తర్వాత పదిరోజులకి ఆఫీసుకి ఫోనొచ్చింది నాకు. "మీ పెదనాన్న గారికి సీరియస్‌గా వుంది. ఒక్కసారి రండి" అంటూ. వాళ్ళ పక్కింటి వాళ్ళు చేశారు.

హాఫ్‌డే లీవ్ తీసుకుని వెళ్ళాను.

నేను వూహించినదానికన్నా ఘోరంగా వుంది అక్కడ పరిస్థితి. డాక్టర్ వచ్చి చూసి "గంటో! రెండు గంటలో!" అన్నాడట.

ఎవరో ఇద్దరు ఆడవాళ్ళు వున్నారు ఇంట్లో. పక్కింటి వాళ్ళు కాబోలు.

పెద్దమ్మ గోడకి అనుకుని నిశ్చలంగా కూర్చుని వుంది.

నేను పెదనాన్న మొహంలోకి తొంగా చూస్తుంటే "క్రింద పడుకోబెట్టాలి" అంది ప్రక్కింటావిడ.

"అల్లుడు ఆ గదిలో వున్నాడు. వెళ్ళి పిలుచు కురా బాబూ కాస్త!" అంది మళ్ళీ ఆవిడే

## సచిన్ ఎందుకు రాలేదు?

కెనడాలో జరిగిన సహారా కప్ క్రికెట్ మ్యాచ్‌లో సచిన్ లేని వెలితి బాగా కన్పించడంతో మూడో మ్యాచ్ తర్వాత సచిన్ టెండూల్కర్‌ని, అజయ్ జడేజాని కెనడా పంపించడానికి ఏర్పాట్లు చేశారు. కానీ విమానం బయలుదేరే సమయానికి అజయ్‌జడేజా ఒక్కడే వచ్చాడు. సచిన్ ఆ సమయానికి 'లూనావాలా'లో పిక్నిక్‌లో వున్నాడట. ఇందులో ఏదైనా రాజకీయం వుందంటారా?



"వాళ్ళు ఇక్కడే వున్నారా!" అనుకుంటూ నేను ఆశ్చర్యంగా లోపలికి నడిచాను.

బెడ్‌రూంలో అడుగుపెట్టబోతూ షాక్ కొట్టినట్టు ఆగిపోయాను. లోపలినుంచి. ఏడుస్తూ బ్రతిమాలుతున్న గాయత్రి . గొంతు వినిపిస్తోంది. వంగి వంగిగా.. నిస్సృహతో వెర్రెక్కినదానిలా.

దగ్గరగా వేసిన తలుపు సందులో నుంచి అస్పష్టంగా కనిపిస్తున్నారు వాళ్ళు. మంచం మీద ఆమెను బలవంతంగా నొక్కిపట్టి వుంచిన అతని వీపు.దండం పెడుతూన్న ఆమె చేతులూ..విఫల యత్నంలో కొట్టుకుంటూన్న కాళ్ళు.

నిస్సహాయంగా వినిపిస్తున్నాయి ఆమె వెక్కిళ్ళు.

నేను అయోమయంగా వెనక్కి తిరిగి వస్తుంటే ఆడవాళ్ళిద్దరూ అభావంగా చూశారు.

ఇంతలో పక్కింటాయన వచ్చారు. ఇద్దరం కలిసి పెదనాన్నని వాకిట్లో పడుకోబెట్టాం.

క్షణాలు లెక్కపెడుతున్నట్టుగా అందరం పెదనాన్నవైపే చూస్తూ నిల్చున్నాం.

"ఇంకెవరికైనా తెలియజేయాలా!" ప్రక్కింటాయన అడిగారు.

"ఏమో మరి! అడ్రస్‌లు తెలియవుగా. ఆ అమ్మాయి బయటికి వస్తే.." బెడ్‌రూం వైపు భయంభయంగా చూస్తూ అంది వాళ్ళ ఆవిడ.

ఆవిడ మాట పూర్తవుతుండగానే ఆ గది తలుపులు విసురుగా తెరుచుకున్నాయి.

పెద్దపులి చేతుల్లోనుంచి తప్పించుకువచ్చినట్టుగా గాయత్రి బయటికి పరుగెత్తుకువచ్చింది.

ఆమెను చూసి నేను ఉలిక్కిపడ్డాను. పదిరోజులలో ఒకమనిషి అలా మారగలదని.. ఎవరైనా చెప్తే నేను నమ్మి వుండేవాడిని కాదు. కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను. ప్రే..త..కళ. కన్పిస్తోంది తన ముఖంలో.

పెదనాన్న కాళ్ళని చుట్టేసి "నాన్నా! నాన్నా!" అంటూ ఏడుస్తోంది. మేమందరం నివ్వెరబోయి చూస్తున్నాం.

అతను వెనకాలే వచ్చాడు. మా చూపులతోను, ఆమె ఏడుపుతోనూ సంబంధం లేనట్టు గాయత్రి భుజం పట్టుకుని బలవంతంగా లోపలికి ఈడ్చుకుపోసాగేడు. నేను అతని వైపు చేయి చాపుతూ "ఏనండీ!" అన్నాను వారింపుగా. అతని చేయి పట్టుకుని గాయత్రిని విడిపించబోయాను.

అంతే నా చెంప ఛెళ్ళుమంది. నేను తేరుకునేలోపులో అతడు గాయత్రితో బెడ్‌రూంలోకి నడిచి తలుపు వేసుకున్నాడు. అందరం అవాక్కై చూస్తుంటే..ఆ నిశ్శబ్దంలోంచి సన్నగా పెద్దమ్మ ఏడుపు వినిపించింది.

"అతనికి మరీ ఇంత పిచ్చి వుందని తెలీలేదు. ఏదో పిల్ల పెళ్ళయితే చాలు అనుకున్నాం గానీ.. తీసుకువెళ్ళి ఆ పిచ్చివాడి చేతుల్లో పెడుతున్నామనుకోలేదు". వెక్కిళ్ళ మధ్య వినిపిస్తోన్న ఆమె మాటలకి నేను వెర్రివాడిలా చూశాను.

"నిక్షేపం లాంటి పిల్ల.. పెళ్ళి కాకపోయినా ఏదో దాని పొట్టకి అది సంపాదించుకుంటూనే వుంది. దాని గొంతుకోశాం నాయనా. మేం దాని గొంతు కోశాం" పెద్దమ్మ ఏడుపు గుండెని కోసేస్తోంది.

"పిచ్చి! గాయత్రి భర్తకి పిచ్చి!" నేనక్కడ ఒక్క క్షణం కూడా నిలబడలేకపోయాను.

"అర్ధగంటలో మళ్ళీ వస్తాను. మా అమ్మావాళ్ళని కూడా తీసుకొని వస్తాను" అని పక్కింటివాళ్ళతో చెప్పి బయటకు వచ్చాను.

గుండెలు పిండేసే ఈ విషాదాన్ని మావాళ్ళతో పంచుకోకుండా వుండడం నాకు సాధ్యం కాలేదు. పైగా ఈ పెళ్ళిని మా అక్కయ్య కుదిర్చిందన్న నిజం మరీ భరించలేనిదిగా వుంది.

'ఎంత దారుణంగా మోసపోయాం మేమందరం!" కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుంటే దాదాపు పరుగెత్తుతున్నట్టుగా ఇంటికి వచ్చాను.

అమ్మ వరండాలో కబుర్లు చెబుతోంది.

ఎవరావిడ? ఆవిడే.. అక్కయ్య పిన్నత్తగారి ఆ..డ..ప..డు..చు..

నేను అడుగు లోపలికి పెడ్తుంటే ఆవిడ అంటోంది.

"మొత్తానికి భలేగా కుదిర్చావమ్మాయ్ పెళ్ళి. వాళ్ళకు ఆ అబ్బాయికి ఇక పెళ్ళి కాదనే అనుకున్నారు".

నేను వులిక్కిపడ్డాను. "అక్కయ్యకి ముందే తెలుసా!"

"ఈ పిచ్చి మూలంగా నలభైఏళ్ళు వచ్చేవరకూ పెళ్ళవలేదు. అలాంటిది నీవు తమాషాగా ఒక్కరోజులో కుదిర్చేశావు."

"సరెలెండి" అంది అక్కయ్య. "పిచ్చో! ఎచ్చో! ఒక మొగుడనేవాడు వుంటేనే స్త్రీకి గౌరవం. పెళ్ళి కాని స్త్రీని లోకం బ్రతకనిస్తుందా?" అక్కయ్య మాటలు.

నడినెత్తిన బండరాళ్ళు పడినట్టు దిమ్మరపోయేను. అలాగే నిలబడిపోయేను.

"నిజమా! పెళ్ళి అంత ముఖ్యమా స్త్రీకి! బ్రతుకు కన్నా కూడా ముఖ్యమా! తల్లీ, తండ్రీ, దగ్గరి బంధువులతో సహా ప్రతిఒక్కరిదీ అదే తీర్మానమా! అలాంటి అనాగరిక తీర్మానానికి మళ్ళీ ప్రశంసాపత్రాలా?"

దుఃఖంతో నా హృదయం వణికింది. "ఎంత దారుణం?"

"వంద అబద్ధాలు ఆడైనా ఒక్క పెళ్ళి చేయమన్నారు. నువ్వు ఒక్క నిజాన్ని దాచిపెట్టి ఒక పెళ్ళి చేశావు.." ఆవిడ మాటల మధ్యలోనే అవుతూ అక్కయ్య అంది.

"ఊరికే చేయడం కాదండీ పిన్ని గారూ! పాతికవేలు కట్నం ఇప్పించాను".

ఆవిడ పెద్దగా నవ్వుతుంటే కళ్ళల్లో గర్వం చిందులేస్తుండగా అక్కయ్య శృతి కలిపింది.

స్పృహ తప్పతున్న నాకు వరండా స్తంభం ఆసరా అయింది.

